

తీరనున్న ఆన్‌'లైన్' కష్టాలు

యూపీఐ పేమెంట్ కౌంటర్‌ను పరిశీలిస్తున్న ఈఓ సూర్యచక్రధరరావు

అన్నవరం: స్థానిక వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి వచ్చే భక్తులకు వ్రతాలు, దేవస్థానంలో సేవలకు ఆన్‌లైన్ పేమెంట్ అమలుతో భక్తులు పడుతున్న ఇబ్బందులకు కాస్త ఉపశమనం కలుగనుంది. భక్తుల ఇబ్బందులపై 'సాక్షి' దినపత్రికలో ఈ నెల 6న కష్టాలు ఆన్‌'లైన్' శీర్షికన ప్రచురితమైన కథనానికి దేవస్థానం ఈఓ నల్లం సూర్య చక్రధరరావు స్పందించారు. శుక్రవారం ఆయన వివిధ కౌంటర్లను సందర్శించారు. అక్కడ సిబ్బందిని ప్రశ్నించగా, ఓ సంస్థ కనెక్టివిటీ కలిగిన టవర్ లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కొందరు భక్తులకు సెల్‌ఫోన్లు ఉండడం లేదని వారు నగదుకు టిక్కెట్లు ఇవ్వాలని అడుగుతున్నారని అన్నారు. దీనిపై ఈఓ స్పందిస్తూ దేవస్థానంలో ఆ ప్రైవేట్ సంస్థ టవర్ ఏర్పాటుకు అనుమతికి మళ్లీ ప్రతిపాదనలు పంపుతామన్నారు. టిక్కెట్ల జారీలో ఇంటర్నెట్ సమస్య వస్తే, సెల్‌ఫోన్లు లేనివారికి నగదుకు టిక్కెట్లు విక్రయించాలని ఆదేశించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్పెషలైజ్డ్ SME బ్రాంచ్ (63646), 48-8-16, 1వ ఫ్లోర్, వి స్పేస్ బిల్డింగ్, వి- హోటల్ ప్రక్కన, శ్రీనగర్, ద్వారకా నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016.

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ దీప్తి ప్రకాష్ సాహూ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.6370755695,
ఆస్తి తనిఖీ కొరకు : 98496 36969

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : 1.మెస్సర్స్ డీఆర్‌కె ఇన్‌ఫ్రా, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ దొడ్డపనేని రవికుమార్, తండ్రి: డి.కోటేశ్వరరావు, ఫ్లాట్ నెం.501, 5వ అంతస్తు, సాయికేతన్ అపార్ట్‌మెంట్, రోడ్డు నెం.1, టొయోటో హర్ష టొయోటో, కొండాపూర్, హైదరాబాద్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500084. 2.శ్రీ దొడ్డపనేని రవికుమార్, మెస్సర్స్ డీఆర్‌కె ఇన్‌ఫ్రా యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్ మరియు వ్యక్తిగత హామీదారు, డి.నెం.10-3-201/1, మామిళ్ళగూడెం, బస్ డిపో వెనుక, ఖమ్మం, తెలంగాణ-507001, 3.శ్రీమతి దొడ్డపనేని ఉషారాణి, మెస్సర్స్ డీఆర్‌కె ఇన్‌ఫ్రా యొక్క పార్ట్‌నర్ మరియు వ్యక్తిగత హామీదారు, డి.నెం.10-3-201/1, మామిళ్ళగూడెం, బస్ డిపో వెనుక, ఖమ్మం, తెలంగాణ-507001, 4.కుమారి సుశాంతి చుండ్రు, మెస్సర్స్ డీఆర్‌కె ఇన్‌ఫ్రా యొక్క పార్ట్‌నర్ మరియు వ్యక్తిగత హామీదారు, డి.నెం.10-3-201/1, మామిళ్ళగూడెం, బస్ డిపో వెనుక, ఖమ్మం, తెలంగాణ-507001, 5.శ్రీ దొడ్డపనేని వెంకట అనిల్ సాయితేజ, మెస్సర్స్ డీఆర్‌కె ఇన్‌ఫ్రా యొక్క పార్ట్‌నర్ మరియు వ్యక్తిగత హామీదారు, విల్లా నెం.26, సైబర్ మెడోస్, మసీదు బండ ప్రైమరీ స్కూల్, హైదరాబాద్, కొండాపూర్, తెలంగాణ-500084 డిమాండ్ నోటీసు తేది: 04-12-2025

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.07.10.2026 నాటికి రూ.3,71,95,322/- + తేది.08.10.2026 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ఆస్తుల వివరములు:
తూర్పుగోదావరి జిల్లా, సామర్లకోట యస్ఆర్ఓ రిజిస్టర్, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామం రియు గ్రామ పంచాయితీ, మారుతీ నగర్, ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర, ఆర్ఎస్ నెం.37-1లోని మొత్తం ఎ.5.78 సెంట్లు మధ్య భాగంలో ఎ.1.97 సెంట్లు తూర్పు వైపు ఎ.0.97లో ఎ.0.67 సెంట్లు, మూడు అంశాలు కింద, 1532 చ॥గ॥లు లేదా 1280.95 చ॥మీ॥లు ఖాళీ స్థలం టైటిల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2038/2004, తేది:23.06.2004 ప్రకారం శ్రీమతి దొడ్డపనేని ఉషారాణి, భర్త: రవికుమార్ గారికి చెందినది. ఐటెమ్ నెం.1 (28 1/2 చ॥గ॥ల స్థలం) కు హద్దులు: తూర్పు: 9 అ॥లు: ఐటెమ్ నెం.2, దక్షిణం: 36 అ॥లు: రాయుడు ముసలయ్య గారి భూమి, పడమర: 5 అ॥లు: పారాబత్తుల ఆదినారాయణ గారి భూమి, ఉత్తరం: 36 అ॥లు: రోడ్డు కోసం 40 అ॥ల స్థలం. ఐటెమ్ నెం.2 (676 1/2 చ॥గ॥ల స్థలం)కు హద్దులు: తూర్పు: 33 అ॥లు: ఈ సర్వే నెం.లోని క్లైయిమెంట్ శ్రీమతి దొడ్డపనేని ఉషారాణి గారి స్థలం, దక్షిణం: 168 అ॥లు: రాయుడు ముసలయ్య గారి భూమి, పడమర: 39 అ॥లు: రాయుడు ముసలయ్య గారి భూమి, ఉత్తరం: 168 అ॥లు: రోడ్డు కోసం 40 అ॥ల స్థలం. ఐటెమ్ నెం.3 (827 చ॥గ॥ల స్థలం)కు హద్దులు: తూర్పు: 58 అ॥లు: ఈ సర్వే నెం.లోని క్లైయిమెంట్ శ్రీమతి దొడ్డపనేని ఉషారాణి గారి స్థలం, దక్షిణం: 127 అ॥లు: రోడ్డు కోసం 40 అ॥ల స్థలం, పడమర: 58 అ॥లు: ఈ సర్వే నెం.లోని అమ్మకందారు మామిడాల నూకరాజు గారి ఎ.0.10 సెంట్లు, ఉత్తరం: 126 అ॥లు: పక్కుర్తి వెంకన్న గారి భూమి.
పైన తెలిపిన మొత్తం హద్దులలో 1532 చ॥గ॥ల విస్తీర్ణంల ఖాళీ స్థలం.
తేది:25.08.2026 నాటి అమ్మకపు నోటీసు ఉపసంహరించుకోబడినది.

రిజర్వు ధర : రూ.2,75,00,000/- ధరావత్తు : రూ.27,50,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేదీ : 18-11-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-10-2026 నుండి 17-11-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2: ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:07-10-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

LIC HFL LIC HOUSING FINANCE LTD

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ : 0891-2746480.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆర్థిక ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అవదించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు.

1) ఋణగ్రహీత పేరు: శ్రీ బాదం వెంకట కృష్ణ సత్యనారాయణ, లోన్ ఖాతా నెం : 710900005132, ఏరియా ఆఫీస్ : కాకినాడ
స్థిరాస్తి వివరములు: ఐటమ్ నెం.1: ప్రస్తుతం కాకినాడ జిల్లా, ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ సబ్-రిజిష్ట్రీ యొక్క అధికార పరిధి, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ, మంత్రిప్రగడవారి వీధి, కొయ్యావారి లేన్, పాత వార్డు నెం.4, ప్రస్తుత వార్డు నెం.13, పాత బ్లాక్ నెం.3, ప్రస్తుత బ్లాక్ నెం.19, T.S. నెం.96 నందు విస్తీర్ణం 124 చ॥గ॥లు లేదా 103.68 చ॥మీ॥లులోని ఖాళీ ఇంటి స్థలం పాత డోర్ నెం.19-7-18/1 & 19-7-18, అసెస్‌మెంట్ నెం.1060014773, ప్రస్తుత డోర్ నెం.19-7-17/1 తో కలదు. మొత్తం ఆస్తి హద్దులు: తూర్పు: 18.00 అ॥లు లేదా 5.49 మీటర్లు, విక్రేతలు కొనుగోలుదారులకు విక్రయించిన స్థలం, పడమర: 18.00 అ॥లు లేదా 5.49 మీటర్లు, ప్రజా రహదారి - కొయ్యావారి లేన్, ఉత్తరం: 61 అ॥ల 9 అంగుళాలు లేదా 19.00 మీటర్లు, చుక్కా కూర్మయ్య మరియు ఇతరుల ఆస్తులు), దక్షిణం: 61 అ॥ల 9 అంగుళాలు లేదా 19.00 మీటర్లు, ర్యాలి సీతారామయ్య మరియు ఇతరుల ఆస్తి.
ఐటమ్ నెం.2: ప్రస్తుతం కాకినాడ జిల్లా, ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ సబ్-రిజిష్ట్రీ యొక్క అధికార పరిధి, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ, మంత్రిప్రగడవారి వీధి, కొయ్యావారి లేన్, పాత వార్డు నెం.4, ప్రస్తుత వార్డు నెం.13, పాత బ్లాక్ నెం.3, ప్రస్తుత బ్లాక్ నెం.19, T.S. నెం.96 నందు విస్తీర్ణం 52.16 చ॥గ॥లులోని స్థలంతో పాటు RCC రూఫ్ భవనం పాత డోర్ నెం.19-7-18/1 & 19-7-18, అసెస్‌మెంట్ నెం.1060014773, ప్రస్తుత డోర్ నెం. 19-7-17/1 తో కలదు. మొత్తం ఆస్తి హద్దులు: తూర్పు: ఈ ఆస్తి చెందిన 18'.00" అ॥ల హద్దు గోడ, ఆ తర్వాత దారవు నూకరాజురెడ్డి గారికి చెందిన ఆస్తి, పడమర: 18'.00" అ॥లు మిగిలిన ఆస్తి అనగా విక్రేతలు కొనుగోలుదారుకు విక్రయించిన 124 చ॥గ॥ల ఖాళీ స్థలం, ఉత్తరం: 26'.01" అ॥ల ప్రహరీ గోడ, దక్షిణం: 26'.01" అ॥ల మేర ర్యాలి సీతారామయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : Account Number : LHFLVK710900005132
IFSC Code : HDFC0004011, Bank : HDFC Bank, Seethammadhara, VSP
Beneficiary Name : LIC HOUSING FINANCE LTD
రిజర్వు ధర : రూ. 48,00,000/- ధరావత్తు : రూ. 4,80,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

2) ఋణగ్రహీత పేరు: శ్రీ చెన్న ఉదయ్ భాస్కర్ & సహ-ఋణగ్రహీత: శ్రీమతి చెన్న దీప్తి
లోన్ ఖాతా నెం : 7003090000147 ఏరియా ఆఫీస్ : కాకినాడ
స్థిరాస్తి వివరములు: కాకినాడ జిల్లా, సామర్లకోట రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, తిమ్మాపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, DTCP వారి LP నెం.42/96 ద్వారా లే-అవుట్ ఆమోదం పొందిన సర్వే నెం.8/1, ప్లాట్ నెం.12A నందు విస్తీర్ణం 191.52 చ॥గ॥లు లేదా 159.69 చ॥మీ॥లులోని స్థలం కలదు. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.10 లోని కొంత భాగం, ప్లాట్ నెం.9 మరియు 9A, పడమర: ప్లాట్ నెం.12, ఉత్తరం: ప్లాట్ నెం.12A లోని మిగిలిన భాగం.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : Account Number : LHFVK71090000147
IFSC Code : HDFC0004011, Bank : HDFC Bank, Seethammadhara, VSP
Beneficiary Name : LIC HOUSING FINANCE LTD
రిజర్వు ధర : రూ. 26,70,000/- ధరావత్తు : రూ. 2,67,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

3) ఋణగ్రహీత పేరు: శ్రీ అనసూరి బాబ్జీ మరియు శ్రీమతి అనసూరి జ్యోతి, లోన్ ఖాతా నెం : 711700009856 &711700009957, ఏరియా ఆఫీస్ : గాజువాక
స్థిరాస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, నక్కపల్లి SRO, పాయకరావుపేట మండలం, పాల్తేరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ యొక్క జిరాయితీ మెట్ట భూమి సర్వే నెం.138/6 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 0.06 సెంట్లులోని తూర్పు వైపున డోర్ నెం. 1-1 దగ్గర విస్తీర్ణం ఎ. 0.03 సెంట్లు లేదా 151.19 చ॥గ॥లు లేదా 126.41 చ॥మీ॥లు స్థలంతో అందులోని RCC రూఫ్ రెసిడెన్షియల్ ఇల్లు కలదు. హద్దులు: తూర్పు: తెలుగుంట సుబ్బారావు గారి మిగిలిన భూమి, దక్షిణం: తెలుగుంట సూర్యనారాయణ గారికి చెందిన భూమి, పడమర: హక్కుదారుని యొక్క మిగిలిన స్థలం, ఉత్తరం: 10 అ॥ల వెడల్పు గల రోడ్డు.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : Account Number : LHFLVKLHFLVK711700009856
IFSC Code : HDFC0004011, Bank : HDFC Bank, Seethammadhara, VSP
Beneficiary Name : LIC HOUSING FINANCE LTD
రిజర్వు ధర : రూ. 54,00,000/- ధరావత్తు : రూ. 5,40,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	09-11-2026, ఉ॥ 11:00 గం॥ల నుండి సా॥ 4:00 గం॥ల మధ్యన
ఆన్‌లైన్ టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	18-11-2026, సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	19-11-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తి (SARFAESI, ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వార్లు ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం LIC హౌసింగ్ ఫైనాన్స్ లి., ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. C1 India Pvt Ltd" వారిచే నిర్వహించబడును.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను మరియు https://www.bankeauctions.com వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడర్లు "M/s. C1 India Pvt Ltd" ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం-122003, హెల్ప్ లైన్ సపోర్ట్ టీమ్: 91-7191981124/25/26, శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com సంప్రదించగలరు.
3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగించబడును.
4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అనుమతి తీసుకుని పైన పేర్కొన్న ఆస్తులను తనిఖీ చేసుకోవచ్చు. మరిన్ని ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం : 94907 38398 & 93922 22077.

* వేలం యొక్క అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు కొరకు అధికారిక వెబ్‌సైట్ - https://online.lichousing.com/eauction/ లో అనుబంధం 2గా పేర్కొనబడ్డాయి.

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. C1 India Pvt Ltd" వారి వెబ్‌సైట్ https://www.bankeauctions.com దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది: 09.10.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆధ్యాత్మిక శోభితం

- రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన దేవీచౌక్ దసరా ఉత్సవాలు
- 93 ఏళ్లుగా నిర్వహణ
- ఈ ఏడాదీ వైభవోపేతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం

విద్యుత్ దీపాలతో మెరిసిపోతున్న దేవీచౌక్‌లోని అమ్మవారి ఆలయం, ఆకట్టుకుంటున్న సెట్టింగ్‌లు (ఫైల్)

సీటీఆర్ఐ(రాజమహేంద్రవరం): దసరా ఉత్సవాలు అనగానే అందరికీ రాజమహేంద్రవరంలోని దేవీచౌక్ గుర్తుకువస్తుంది. భారీ సెట్టింగ్‌లు, మైమరపించే విద్యుత్ దీపాల అలంకరణలు, నాటకాలతో ఇక్కడ అంగరంగా వైభవంగా బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి నవరాత్ర వేడుకలు నిర్వహిస్తారు. ఉమ్మడి జిల్లా ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ ఏడాది కూడా అత్యంత వైభవోపేతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు.

1934లో ప్రారంభం

దేవీచౌక్ ప్రాంతంలో (అప్పట్లో మూడు లాంతర్ల సెంటర్) 1934లో దసరా వేడుకలను ప్రారంభించారు. నగరానికి చెందిన బత్తుల కామరాజు, బత్తుల మునియ్య.. కలకత్తాకు చింతపండు వ్యాపారం నిమిత్తం తరచూ వెళ్లేవారు. దసరా సమయంలో అక్కడ జరిగే దేవీ నవరాత్రులను చూసి ఆశ్చర్యపోయారు. అలా 1934లో మూడు లాంతర్ల సెంటర్‌లో అమ్మవారి ఉత్సవాలను ప్రారంభించారు. 1960లో అమ్మవారి పాలరాతి విగ్రహాన్ని అప్పటి మున్సిపల్ చైర్మన్ నిడమర్తి వెంకట నరసింహరావు ఆధ్వర్యంలో ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి ఆ సెంటర్ దేవీచౌక్‌గా పేరు వచ్చింది.

సినీ ప్రముఖుల రాక

ఎస్వీ రంగారావు, అక్కినేని నాగేశ్వరరావు, సీఎస్సార్ ఆంజనేయులు, గుమ్మడి వెంకటేశ్వరరావు, జమున, ప్రభాకర్‌రెడ్డి, రేలంగి, అంజలీదేవి, ఆదినారాయణ రావు, సత్యనారాయణ, జి.వరలక్ష్మి, సావిత్రి, జెమినీ గణేష్, కృష్ణ, శారద, చలం, గీతాంజలి, రాజబాబు వంటి ప్రముఖ తెలుగు నటులతో పాటు సునీల్ దత్ వంటి హిందీ నటులు కూడా ఇక్కడ నాటకాలను తిలకించారు. సుబ్బిశెట్టి నాటకంలో సుబ్బిశెట్టిగా పద్మనాభం, బాల నాగమ్మలో మాయల ఫకీర్‌గా రాజనాల నటించిగా, 1966, 68 సంవత్సరాల్లో రాజసులోచన ఇక్కడ నాట్యం చేశారు.

నేటి రాత్రి ప్రతిష్ఠాపన

దేవీచౌక్‌లో ఈ నెల 11వ తేదీ నుంచి బాలా త్రిపుర సుందరీదేవి దసరా మహోత్సవాలు ప్రారంభమవుతాయి. 10వ తేదీ రాత్రి 9.18 గంటలకు అమ్మవారిని ప్రతిష్ఠిస్తారు. ఈ మేరకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

నాటకాలకు ప్రసిద్ధి

దసరా ఉత్సవాలసందర్భంగా రోజూ రాత్రి ప్రదర్శించే నాటకాలకు ఇప్పటికీ జనం భారీగా తరలివస్తారు. శ్రీరామాంజనేయ యుద్ధం, శ్రీకృష్ణ తులాభారం, చింతామణి, బొబ్బిలి యుద్ధం, మహాకవి కాళిదాసు, సత్యహరిశ్చంద్ర, గయోపాఖ్యానం, బాల నాగమ్మ, కురుక్షేత్రం వంటి నాటకాలలో ప్రసిద్ధి చెందిన రంగస్థలం నటులు నటించారు. సురభి వారు ప్రదర్శించే నాటకాలలో ఫైర్ సెట్టింగ్ ఆకట్టుకునేది. ఇక్కడ ప్రదర్శించే నాటకాలలో షణ్ముక ఆంజనేయరాజు, పీసపాటి నరసింహమూర్తి, సూరవరపు వెంకటేశ్వర్లు, కాగితం సుబ్బారావు, లక్ష్మణరావు, సీఎస్ఆర్ ఆంజనేయులు, ద్వారంపూడి సూర్యారావు వంటి దిగ్గజాలు నటించారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి

> దసరా ఉత్సవాల నిర్వహించే తొమ్మిది రోజులూ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు వేలాదిగా తరలివస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన అమ్మవారి ఉత్సవాలను ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రతి రోజు ఉదయం నుంచి కుంకుమ పూజలు, అమ్మవారికి విశేష పూజలు నిర్వహిస్తాం. రోజూ రాత్రి ప్రసిద్ధి చెందిన నాటకాల ప్రదర్శన జరుగుతుంది. – **బత్తుల రాజరాజేశ్వరరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు**

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బుల్లిరాజు (ఫైల్)

తొండంగి: బెండపూడి జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. తొండంగి ఎస్సై జగన్మోహన్‌రావు కథనం ప్రకారం.. అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నాతవరం గ్రామానికి చెందిన తాపీమేస్త్రి నందిక గోవిందుకు సంతోష్‌కుమార్, బుల్లిరాజు (20) ఇద్దరు కుమారులు ఉన్నారు. సంతోష్ కుమార్ డ్రైవర్‌గా, బుల్లిరాజు తాపీమేస్త్రిగా పనిచేస్తున్నాడు. డ్రిల్లింగ్ మెషీన్ కొనుగోలు చేసేందుకు శుక్రవారం ఉదయం నాతవరంలో అన్నయ్య బైక్ తీసుకుని బుల్లిరాజు రాజమహేంద్రవరం బయలుదేరాడు. ఈ నేపథ్యంలో బెండపూడి జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో బుల్లిరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఎస్సై జగన్మోహన్‌రావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తాపీమేస్త్రిగా పనిచేస్తూ తండ్రికి చేదోడువాదోడుగా ఉండే బుల్లిరాజు మృతితో ఆ కటుంబంలో విషాదచాయలు అలముకున్నాయి.

బీసీ రిజర్వేషన్లు ఓ రాజకీయ డ్రామా

ఇళ్ల భాస్కరరావు, రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ మాజీ చైర్మన్

దేవరపల్లి: స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అంటూ రాజకీయ డ్రామాను చంద్రబాబు ప్రభుత్వం ఆడుతుందని రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీసీ సంఘం నాయకుడు ఇళ్ల భాస్కరరావు విమర్శించారు. శుక్రవారం ఆయన గోపాలపురంలో విలేకర్లతో మాట్లాడారు. ఇది భారత సర్వోన్నత న్యాయస్థానం తీర్పుతో బట్టబయలైందన్నారు. రాజ్యాంగపరంగా 50 శాతం రిజర్వేషన్ల పరిమితి దాటితే కోర్టులో నిలబడదని చంద్రబాబుకు ముందే తెలిసినా, కేవలం బీసీలను మభ్యపెట్టి ఓటు బ్యాంకు రాజకీయాలు చేశారనేది తేలిపోయిందన్నారు. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు చంద్రబాబు ప్రభుత్వానికి చెంపపెట్టు తగిలిందన్నారు. కూటమి ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 34 శాతం బీసీ రిజర్వేషన్ల జీఓలను హైకోర్టు తీవ్రంగా తప్పుపడుతూ కొట్టివేసిందన్నారు. రెండు రోజులు ఢిల్లీ పర్యటనలో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో భేటీ అయిన చంద్రబాబు కనీసం బీసీ రిజర్వేషన్ల కోసం వినతిపత్రం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. చంద్రబాబు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన 34 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జీఓలు ఇచ్చిన వెంటనే పచ్చ పార్టీ శ్రేణులు చంద్రబాబు బీసీ పక్షపాతి అంటూ బ్యానర్లు, ఫ్లెక్సీలు కట్టి క్షీరాభిషేకాలు చేసిన నాయకులు ఇప్పుడు బీసీలకు ఏం సమాధానం చెబుతారని ఇళ్ల భాస్కరరావు ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోసాలను బీసీలు గమనిస్తున్నారని అన్నారు.

ఎస్‌జీఎఫ్‌ఐ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

13 జిల్లాల నుంచి 486 మంది హాజరు

రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): స్థానిక జిల్లా క్రీడా మైదానంలో పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో 70వ ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. వీటిని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పి.రాజబాబు, డీఈఓ పి.రమేష్, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, డీఎస్‌డీఓ వి.సతీష్‌కుమార్ ప్రారంభించారు. ఎస్‌జీఎఫ్‌ఐ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ అండర్-17, 19 బాల బాలికల విభాగంలో ఈ నెల 11 వరకు జరిగే ఈ పోటీల్లో 13 జిల్లాల నుంచి 486 మంది క్రీడాకారులు హాజరయ్యారని తెలిపారు. ప్రారంభ సూచికంగా బెలూన్లు ఎగురవేసి, క్రీడా జ్యోతిని వెలిగించారు. కార్యక్రమంలో చేయూత రవి, ఎస్‌జీఎఫ్‌ఐ అడ్మిన్ కార్యదర్శి కుమారి, రవిరాజు, జార్జి, బంగార్రాజు, మాచరరావు, శ్రీనివాస్, పట్టాభి, నాగమణి, వెయిట్ లిఫ్టింగ్ సంఘ ప్రతినిధి బడేటి వెంకటరమణ, డీఎస్ఏ కోచ్ చిన్నారి, వివిధ జిల్లాల కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ

విద్యార్థి నాగచరణ్‌ను అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

బాలాజీచెరువు: మధ్యప్రదేశ్ తైక్వాండో ఇండోర్‌లో నిర్వహించిన జాతీయ తైక్వాండో పోటీల్లో ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఈ ప్రథమ సంవత్సర విద్యార్థి సీహెచ్ నాగచరణ్ సిల్వర్ మెడల్ సాధించాడు. ఇందులో దేశంలోని 16 రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా, ఆంధ్రప్రదేశ్ నుంచి నాగచరణ్ పాల్గొని ప్రతిభ చాటాడు. శుక్రవారం అతన్ని కళాశాల ప్రిన్సిపాల్ నాగశ్రీకాంత్, కరస్పాండెంట్ కిరణ్, జీవీ కృష్ణంరాజు, పీడీ కాశీ, పీఆర్ఓ సాయిబాబు అభినందించారు.

రంజీ జట్టుకు నలుగురి ఎంపిక

రాష్ట్ర అండర్-23 క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైన శ్రావణ్

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి నలుగురు క్రికెట్ క్రీడాకారులు ఆంధ్రా రంజీ జట్టుకు ఎంపికయ్యారని క్రికెట్ సంఘం అధ్యక్షుడు తలాటం హరీష్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుంచి కర్ణాటకలో ప్రారంభం కానున్న రంజీ పోటీల్లో సీహెచ్ స్టీఫెన్, పి.సత్యనారాయణ రాజు, ఎస్వీ రాహుల్, సాయితేజ ఆడనున్నారన్నారు. ఒకేసారి నలురుగు క్రికెటర్లు రంజీకి ఎంపిక కావడం ఉమ్మడి జిల్లాకు గర్వకారణం అన్నారు.

అదేవిధంగా అండర్-23 జట్టుకు కెప్టెన్‌గా తోట సాయి శ్రావణ్ ఎంపికయ్యారు. రంజీకి, రాష్ట్ర అండర్-23 జట్టుకు ఎంపికైన క్రీడాకారులను అసోసియేషన్ సభ్యుడు నవాజ్, కార్యదర్శి నక్కా వెంకటేష్, సత్యానందం శుక్రవారం కాకినాడలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

రొయ్యల్లో వైరస్‌పై పరిశీలన

కాకినాడ రూరల్: చెరువుల్లో పెంచుతున్న రొయ్యల్లో వైట్ స్పాట్ సిండ్రోమ్ వైరస్ (డబ్ల్యూఎస్ఎస్‌వీ) సోకినట్టు అనుమానాలు ఉన్న చెరువులను ఎస్ఐఎఫ్‌టీ ప్రిన్సిపాల్, మత్స్యశాఖ అదనపు సంచాలకులు డాక్టర్ ఎస్.అంజలి ఆదేశాలతో ఎన్ఎస్‌పీఏడీ బృందం శుక్రవారం పరిశీలించింది. జిల్లాలోని చొల్లంగిపేటతో పాటు అనుమానిత ప్రాంతాలలో వ్యాధి పరిస్థితిని పరిశీలించేందుకు బృంద సభ్యులు ప్రొఫెసర్ ఎన్ఎస్ చైతన్య, జూనియర్ కన్సల్టెంట్ పి.శ్రీనివాస్‌లు చెరువుల వద్దకు వెళ్లి రైతులకు అవగాహన కల్పించారు. వ్యాధిని అరికట్టేందుకు జీవ భద్రతా చర్యలు, చెరువుల పరిశుభ్రత, నీటి నాణ్యత నిర్వహణ, ముందస్తు జాగ్రత్తలను తెలిపారు.

2030 నాటికి వెయ్యి కోట్ల కుంకుమార్చనలు లక్ష్యం

మాట్లాడుతున్న పరిపూర్ణానంద సరస్వతి

కాకినాడ రూరల్: దేశం సుభిక్షంగా ఉండాలని కాకినాడలో లలితా సహస్ర నామార్చనతో కుంకుమార్చనలు మూడేళ్ల కిందట చేపట్టామని, 2030 నాటికి వెయ్యి కోట్ల లక్ష్యంగా సాగుతున్నామని శ్రీపీఠం నిర్వాహకుడు పరిపూర్ణానంద సరస్వతి వెల్లడించారు. రమణయ్యపేట శ్రీపీఠంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మహాశక్తి యాగం- 2026 గురించి తెలిపారు. దసరా ఉత్సవాల్లో భాగంగా నాలుగో ఏడాది కార్యక్రమం ద్వారా వంద కోట్ల కుంకుమార్చనలు నిర్వహిస్తామని, తద్వారా నాలుగేళ్లలో 4 వందల కోట్ల కుంకుమార్చనలు పూర్తవుతాయన్నారు. ఆదివారం నుంచి దసరా వరకు రోజుకు 40 వేల పైబడి భక్తులు పూజలకు హాజరవుతారని అన్నారు. శ్రీపీఠంలో ఐశ్వర్యాంబిక అమ్మవారికి ప్రతి రోజు ఒక్కో అలంకరణ ఉంటుందన్నారు. 17న 24 వేల మంది విద్యార్థులతో సరస్వతి పూజలు తలపెట్టామన్నారు. 18న అష్టమి రోజున ఉదయం దశ సహస్ర ఐశ్వర్య దీప పూజ 10 వేల మందితో, సాయంత్రం సహస్ర కుండాత్మక నవశక్తి హోమం వెయ్యి మందితో నిర్వహిస్తామన్నారు. 19న మహానవమి పూర్ణాహుతి, 20న విజయదశమి సహస్ర కలశాభిషేకం ఉంటుందన్నారు.

అంగన్‌వాడీలపై విరుచుకుపడిన నకిలీ విలేకరి

నకిలీ విలేకరి రాఘవ

కాకినాడ క్రైం: నేను రిపోర్టర్‌ని.. నన్నే ఎదురిస్తావా.. కాళ్లు విరగ్గొడతా, సెంటర్ మూయించేస్తా. డబ్బులు ఇవ్వడానికి ఇంకా ఎంత సేపు.. ఇదీ ఓ నకిలీ విలేకరి రాద్ధాంతం. శుక్రవారం మధ్యాహ్నం ఈ ఉదంతం కాకినాడ అంగన్‌వాడీ వర్గాల్లో తీవ్ర కలకలం రేగింది. సుమారు 55 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి దుమ్ములపేట సెక్టార్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కోడ్ నంబర్లు 138, 143, నూకాలమ్మ మాన్యం కోడ్ నంబర్ 145 అంగన్‌వాడీ సెంటర్లలో రచ్చ చేశాడు. తాను 'సాక్షి' పేపర్ విలేకరినని, డబ్బులు ఇవ్వాలని బెదిరించాడు. పిల్లలు తక్కువ మందే ఉన్నారు.. అంగన్‌వాడీ సెంటర్ నిర్వహణ ఏం బాగాలేదంటూ హల్‌చల్ చేశాడు. డబ్బులు ఇవ్వాలంటే మూడు సెంటర్ల అంగన్‌వాడీ టీచర్లను బెదిరించాడు. వారు అప్రమత్తమై ఉన్నతాధికారులకు చెప్పడంతో అంతా ఏకమై చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఆ నకిలీ విలేకరి నిర్వాకంపై ఫిర్యాదు చేశారు. తాను మండపేటకు చెందిన వాడినని పేరు రచ్చ రాఘవ అని చెబుతున్నాడు.

లోవలో రేపటి నుంచి దసరా మహోత్సవాలు

నవరాత్రి ఉత్సవాల్లో వివిధ రూపాల్లో దర్శనం ఇవ్వనున్న తలుపులమ్మ తల్లి

తుని రూరల్: లోవ దేవస్థానంలో ఈ నెల 11 నుంచి దసరా నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయని డిప్యూటీ కమిషనర్ పి.విశ్వనాథరాజు తెలిపారు. ఈ నెల 20 వరకు తలుపులమ్మ అమ్మవారికి విశేష అలంకరణలు ఉంటాయన్నారు. అదేవిధంగా అమ్మవారి మాలధారణకు ఏర్పాట్లు చేశామన్నారు. ఆదివారం అమ్మవారి మాలధారణ ప్రారంభమై 19న భక్తులు మాలధారణ విరమణ చేయాల్సి ఉందన్నారు. దీక్ష నియమాలు, పూజ విధానం, దీక్ష మహత్యం తెలియజేసే పుస్తకాలను ముద్రించి భక్తులకు అందుబాటులో ఉంచామన్నారు. సామూహిక కుంకుమ పూజలకు అవసరమైన సామగ్రి దేవస్థానం సమకూర్చుతుందన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్లు, ఉచిత ప్రసాదాలు, తాగునీరు వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలిపారు.

9 రోజుల అలంకరణలు

అమ్మవారు తొమ్మిది రోజులు ప్రత్యేక అలంకణలో దర్శనమివ్వనున్నారు. 11న బాలా త్రిపురసుందరీ దేవిగా, 12న గాయత్రి దేవిగా, 13న అన్నపూర్ణాదేవిగా, 14న మహాచండీదేవిగా, 15న లలితా త్రిపుర సుందరీదేవిగా, 16న మహాసరస్వతీ దేవిగా, 17న మహాలక్ష్మీదేవిగా, 18న దుర్గాష్టమి పర్వదినాన్ని పురష్కరించుకుని దుర్గాదేవిగా, 19న మహిసాసుర మర్దినిగా, 20న రాజరాజేశ్వరీదేవిగా అలంకరణ ఉంటుందని ఈఓ తెలిపారు.

కాజ్‌వే పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తాం

డ్రైనేజీ శాఖ డీఈఈ హేమలత

సామర్లకోట: వీకే రాయపురం ఏలేరు కాలువలో కోతకు గురైన కాజ్‌వేకు తాత్కాలిక మరమ్మతులు త్వరలో ప్రారంభిస్తామని డ్రైనేజీ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.హేమలత శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం 'సాక్షి' దినపత్రికలో 'కాలువ దాటించని హామీ' అనే శీర్షికన వచ్చిన కథనానికి ఆమె స్పందించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఏలేరు కాలువ ఉధృతంగా ప్రవహించడంతో వీకే రాయపురంలోని కాజ్‌వే కోతకు గురై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని ఆమె అంగీకరించారు. వరి పంట కోతల సమయం దగ్గర పడుతుండడంతో రైతుల రాకపోకలు, పంట ఉత్పత్తుల రవాణాకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా సమస్య శాశ్వత పరిష్కారానికి వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

LAND FOR SALE
■ రాజమండ్రి మల్లయ్యపేట, 40 Feet మెయిన్ రోడ్డులో వ్యాపారం / బిజినెస్‌కు అనుకూలంగా ఉత్తరముఖం 177 చదరపు గజాలు స్థలము అమ్మబడును. ✆ : 94404 02307 [R-1661]

PLOT FOR SALE
■ దసరా ఆఫర్: 10 గ్రాములు గోల్డ్ & ఫ్రీ రిజిస్ట్రేషన్. 9 లక్షలకే ప్రకాశం జిల్లా అద్దంకి దగ్గరలో 22 సెంట్లు 96 ఎర్రచందనం / శ్రీగంధం మొక్కలతో. ✆ 89851 39888 [B-1320747]

Wanted
■ కాకినాడ పరిసర ప్రాంతాలలో ఉప్పాడలో అర్జెంటుగా Male సెక్యూరిటి సూపర్‌వైజర్ సెక్యూరిటి గార్డ్స్ కావలెను. భోజనం+వసతి కలదు. 8790782255, 8500405004 [G-802767]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.